## క్లుప్తంగా

### తపాలా కార్యాలయం తనిఖీ

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలోని తపాలా కార్యాలయాన్ని మంగళవారం తపాలాశాఖ పరకాల సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ అనంత రామ్‌నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రజలకు తపాలా కార్యాలయాల ద్వారా కేంద్ర ప్రభుత్వ పొదుపు పథకాలు ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలకు భద్రత, పొదుపు పథకాలు, టాటా గ్రూప్ ప్రమాద బీమా పథకాలు రైతులకు వ్యవసాయ కూలీలకు ప్రభుత్వ, ప్రైవేట్ వ్యక్తులు ప్రతి ఒక్కరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ పోస్ట్ మాస్టర్ కృష్ణ, సంతోష్, బీపీఎంలు గణేష్, తిరుపతి, దశరత్ రెడ్డి, లక్ష్మీనర్సయ్య, కృష్ణ,, సురేష్, నవీన్, వేణు, నానిత, మహేశ్వరి తదిరులు పాల్గొన్నారు.

### బీఎంఎస్‌లో చేరిక



భూపాలపల్లి అర్బన్: భారతీయ మజ్దూర్ సంఘ్(బీఎంఎస్)లో మంగళవారం ఏరియాలోని వివిధ సంఘాల 6వ గని యువ కార్మికులు చేరారు. ఈ సందర్భంగా బీఎంఎస్ కార్యాలయంలో ఏరియా బ్రాంచ్ ఉపాధ్యక్షుడు అప్పాని శ్రీనివాస్ కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. యూనియన్‌లో చేరిన వారిలో మల్యాల కార్తీక్, పునీత్‌రావు, ప్రవీణ్, అనిల్, సాగర్, సుభాష్, అనిల్, శివ, డేవిడ్, శ్రావణ్, రమేష్ ఉన్నారు. నాయకులు జనార్ధన్, మల్లేష్, నర్సింగరావు, రఘుపతిరెడ్డి, ఓదెలు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌లో పలువురి..

మహాముత్తారం: మండలంలోని యామన్‌పల్లి గ్రామానికి చెందిన పలువురు సోమవారం రాత్రి మంథనిలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వీరికి పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కల్వచర్ల రాజు, రైతుసమితి అధ్యక్షుడు మార్క రాము, బీఆర్‌ఎస్ నాయకులు బాలాజీనాయక్ తదితరులు ఉన్నారు.

### లావణి పట్టాలకు పంట రుణాలివ్వాలి

కాటారం: లావణి పట్టాలు కలిగిన రైతులకు బ్యాంకు అధికారులు రుణాలు ఇవ్వకుండా ఇబ్బందులు గురి చేస్తున్నారని వెంటనే పంటరుణాలు ఇచ్చేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు బెల్లంకొండ పోచయ్య, పీక కిరణ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. లావణి పట్టాలకు పంట రుణాలు ఇవ్వకపోవడం రైతులను అవమానపర్చడమే అని అన్నారు. బ్యాంక్ అధికారులు రుణాల మంజూరులో సవాలక్ష నిబంధనలు విధించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలోని లావణిపట్టా కల్గిన ప్రతి రైతుకు బ్యాంక్ రుణం తక్షణమే అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు ఇసునం మహేందర్, అక్కల బాపు, బొబ్బిలి రాజయ్య, రమేశ్ పాల్గొన్నారు.

### లబ్ధిదారులకు అందించాలి

మహదేవపూర్: దళితబంధు పథకం అర్హులైన లబ్ధిదారులకు అందించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సురేష్ తెలిపారు. ఈమేరకు మండల కేంద్రంలో మంగళవారం ధర్నా చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దళితబంధు పథకం అర్హులకు కాకుండా బీఆర్‌ఎస్ పార్టీ వారికి ఇస్తున్నారని ఆరోపించారు. సమత సైనిక్‌దళ్ జిల్లా అధ్యక్షుడు శివరాజు, మాల మహానాడు నాయకులు మేర్గు పెద్ద సమ్మయ్య, నేతకాని సంఘం నాయకులు జనగాం సమ్మయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు దర్మయ్య పాల్గొన్నారు.

### వాహనాల తనిఖీ

మహదేవపూర్: మండల కేంద్రంలోని జాతీయ రాహదారిపై బొమ్మపూర్ క్రాసు వద్ద ఎస్సై భవనిసేన్ ఆధ్వర్యంలో మంగళవారం వాహనాల తనిఖీ చేపట్టారు. మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో తనిఖీలు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

మొగుళ్లపల్లి: ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సర్పంచ్



రేగొండలో..



# చాకలి ఐలమ్మ జీవితం ఆదర్శం

చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను మంగళవారం జిల్లా వ్యాప్తంగా పలు పార్టీల నాయకులు, ప్రజాప్రతనిధులు, రజక సంఘం నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం ఆనాటి దొరల మీద అన్ని వర్గాల ప్రజల కోసం ఉద్యమం చేశారని తెలియజేశారు. ఆమె ఉద్యమ స్ఫూర్తి ఆదర్శమన్నారు. ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.

\- సాక్షి నెట్‌వర్క్



కాటారం: ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు



మల్హర్‌లో..



మహదేవపూర్‌లో..



చిట్యాల: పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

# కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దు

మల్హర్: మాయమాటలు చెప్పే కాంగ్రెస్ నేతల మాటలను ప్రజలు నమ్మవద్దని బీఆర్‌ఎస్ మంథని నియోజకవర్గ అభ్యర్థి, పెద్దపల్లి జెడ్పీచైర్మన్ పుట్ట మధు అన్నారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా రెండో రోజు భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణితో కలిసి మండలంలో తాడిచర్ల, పెద్దతూండ్ల, గాదెంపల్లి, కొయ్యూరు గ్రామాల్లో మధు పాదయాత్ర చేశారు. ఓటర్లను కలిసి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ హయాంలోనే పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలయ్యాయన్నారు. ప్రజల కష్టాలు తెలుసుకోవాలనే తపనతోనే ప్రజా ఆశీర్వాద యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు



మాట్లాడుతున్న పుట్ట మధు

కుంభం రాఘవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మల్క సూర్య ప్రకాశ్‌రావు, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు గోనే శ్రీనివాసరావు, సర్పంచ్ సుంకరి సత్తయ్య, ఎంపీటీసీ రావుల కల్పన మొగిళి, మండల నాయకులు కోట రవి, వాల యాదగిరిరావు, తాజోద్దిన్ తాడిచర్ల గ్రామశాఖ అధ్యక్షుడు మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

భూపాలపల్లి అర్బన్: సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ బ్రాంచీ కార్యదర్శి కుడుదుల వెంకటేష్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం జీఎం కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి జీఎం కార్యాయలంలోని ఎస్‌ఓటుజీఎం వెంకటయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ.. సింగరేణిలో పని చేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని, ఉచిత వైద్యం అందించాలని, బోనస్ పెంచాలని డిమాండ్ చేశారు. గతంలోయాజమాన్యం సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఒప్పందం



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

లో జరిగిన కొన్ని అంశాలను మాత్రమే పరిష్కరించారని పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్మికులు సతీష్, శ్రీనివాస్, విజేందర్, శంకర్‌నారాయణ, తిరుపతి, రాజేష్, రాములు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



చిట్యాల: రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు

చిట్యాల: మండలంలోని నైన్‌పాక ఉన్నత పాఠశాల విద్యార్థులు బాల్ బ్యాడ్మింటన్ పోటీలో రాష్ట్రస్థాయికి ఎంపికై నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిళ తెలిపారు. మంగళవారం హనుమకొండ జేఎన్‌ఎస్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్ 16 సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలో అభిలాష్, శివమని అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులను పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఎస్.లింగయ్యలను అభినందించారు. ఈ నెల 30న ఆర్మూర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

**రాష్ట్ర స్థాయి టోర్నీకి రాజ్‌కుమార్**

గణపురం: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఆరోవ తరగతి చదువున్న మండల కేంద్రానికి చెందిన కల్లూరు రాజ్‌కుమార్ అండర్ 14 బాల్ బ్యాడ్మింటన్ విభాగంలో వరంగల్ ఉమ్మడి జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి టోర్నీకి ఎంపికయ్యారు. ఈ నెల 30న నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని పాఠశాల ప్రిన్సిపాల్ సుమన్ ఒక మంగళవారం తెలిపారు. రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన రాజ్‌కుమార్‌ను పాఠశాల సిబ్బందితో పాటు బాల్ బ్యాట్‌మెంటన్ సీనియర్ క్రీడారుడు ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, క్రీడాకారులు మాడిశెట్టి రవీందర్,ముక్కెర సుకెందర్, రాజు, సతీష్ తదితరులు అభినందించారు.

# ఎస్‌జీఎఫ్ జోనల్ స్థాయి క్రీడా పోటీలు

కాటారం: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాల ఆవరణలో మంగళవారం నిర్వహించిన జోనల్ స్థాయి క్రీడా పోటీలు హోరాహోరిగా కొనసాగాయి. కాటారం, మల్హర్ మండలాలకు చెందిన బాలబాలికలు అండర్-14, అండర్-17 విభాగంలో ఖోఖో, వాలీబాల్, కబడ్డీ క్రీడా పోటీల్లో తలపడ్డారు. కాగా, విజేతలకు బహుమతులు అందజేశారు. పలు క్రీడా పోటీల్లో క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో నిర్వాహకులు వారిని జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ క్రీడా పోటీలకు ఎంపిక చేశారు. ఈ నెల 29, 30న భూపాలపల్లిలో నిర్వహించే జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు పాల్గొంటారని ఎస్జీఎఫ్ జిల్లా సెక్రటరీ



ఖోఖో పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

సిరంగి రమేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బుచ్చయ్య, జోనల్ కన్వీనర్ రాధా, మండల కన్వీనర్ మంథెన శ్రీనివాస్, మల్హర్ కన్వీనర్ కార్తీక్, పీడీ రాజయ్య, పీఈటీ, పీడీలు పాల్గొన్నారు.

# కేటీపీపీలో చోరీపై కొనసాగుతున్న విచారణ

గణపురం: మండలంలోని చెల్పూరు కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో కొద్ది నెలల క్రితం జరిగిన భారీ చోరీపై పోలీసుల విచారణ అత్యంత రహస్యంగా కొనసాగుతుంది. ప్రధాన ప్లాంట్‌లో పరికరాలు నిల్వ చేసే స్టోర్ రూంల నుంచి సుమారుగా రూ.84 లక్షల విలువ గల పరికరాలను చోరీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో జెన్‌కో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేటీపీపీ అధికారులు జూన్ 6న గణపురం పోలీస్ స్టేషన్‌లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటి నుంచి విచారణ చేస్తున్న పోలీసులు ఈ నెల 20న అనుమానితులుగా భావించి 60 మంది కేటీపీపీ ఇంజనీర్లతో పాటు జేపీఏ,ఆర్టిజన్‌లను విచారణకు హాజరు కావల్సిందిగా సర్క్యులర్ జారీ చేశారు. విచారణ కొనసాగిస్తున్న పోలీసులకు అనుమానం వచ్చిన వారిని వారి పద్ధతిలో విచారించగా ఒక్కొక్కరిగా నిందితులు బయట పడుతున్నారు. కేటీపీపీలో ఏదైన పరికరాలు రిపేరుకు వస్తే వాటిని సరిచేసే చెల్పూరులో కల్యాణి ఇంజనీరింగ్ వర్క్ షాపు యజమాని ఠాగూర్ వద్ద పలు విలువైన వస్తువులు దొరకడంతో అతడిని నాలుగు రోజుల క్రితం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అదేక్రమంలో ఏడీఈ కిరణ్ కుమార్‌ను కూడా సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ విచారాణను అత్యంత గోప్యంగా పోలీసులు కొనసాగిస్తున్నారు. పోలీసుల అదుపులో ఇప్పటికే కొంత మంది ఉద్యోగులు ఉన్నారు. వారిని విచారణ చేస్తూ వారి వద్ద చేపడుతున్న సమాచారం మేరకు నిందితులను గుర్తిస్తూ ఒక్కొక్కరిగా మీడియాకు కూడా తెలియకుండా అరెస్టులు చేస్తూ రిమాండ్‌కు తరలిస్తున్నారు. కేటీపీపీ చోరీ విషయంగా ఉన్నతస్థాయి అధికారులతో పాటు మరి కొంత మంది ఉద్యోగులు ఉన్నట్లుగా సమాచారం. అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన కిరణ్‌కుమార్‌కు మద్దతుగా కొందరు ఇంజనీర్లు మంగళవారం విధులకు హాజరు కానట్లుగా తెలిసింది.

# గణపతి మండపాల వద్ద అన్నదానం



టేకుమట్ల: పద్మశాలి కాలనీలో అన్నదానం

చిట్యాల: మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద హనుమాన్ భజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు దాతలు గంగాధారి రాజు–స్వప్న దంపతులు పూజలు నిర్వహించి భక్తులకు మహాన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు రాజు, సురేష్, నరేందర్, మొగిలి, సదయ్య పాల్గొన్నారు.

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని గ్రామ పంచాయతీ వద్ద గల వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని సర్పంచ్ వసంతమోహన్‌రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి భారీగా భక్తులు తరలి వచ్చి అన్నదానం ప్రసాదం స్వీకరించారు.



కాళేశ్వరంలో..

**కుంకుమ పూజ**

కాటారం: మండల కేంద్రంలోని గారెపల్లిలో రెడ్డిగాండ్ల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం, కాటారం భక్తాంజనేయ స్వామి ఆలయంలోని గణపతిమండపం వద్ద మంగళవారం కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున కుంకుమ పూజల్లో పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన చేశారు. రెడ్డిగాండ్ల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద చల్ల జక్కిరెడ్డి–లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో మహాన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు కామిడి వెంకట్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రత్న సమ్మిరెడ్డి, పురోహితులు నిఖిల్‌శాస్త్రి పాల్గొన్నారు.



మహదేపూర్‌లో..

మహదేవపూర్: గణపతి నవరాత్రుల్లో భాగాంగ మండల కేంద్రంలో సాగర సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మహిళలు కుంకుమార్చనాలు చేశారు. చౌరస్తా గణపతి, శివాజీ చౌక్ గణపతుల వద్ద మహాన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువత మహిళలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టేకుమట్ల: గణపతి నవరాత్రోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని గణపతి మండపాల్లో మంగళవారం ఉత్సవ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని పద్మశాలి కాలనీలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద మండల కేంద్రానికి చెందిన రేనుకుంట్ల శ్రీధర్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



కాటారం: జక్కిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో..



చిట్యాల: అన్నం వడ్డిస్తున్న దాతలు రాజు-స్వప్న



టేకుమట్లలో..

## సంక్షిప్త సమాచారం

**ఉన్నత స్థాయికి చేరుకోవాలి**

గణపురం: విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదిగి మంచి భవిష్యత్‌ను ఎంచుకోవాలని ఎస్సై సాంబమూర్తి అన్నారు. గణపురం మండలంలోని మైలారం జ్యోతిరావుపూలే పాఠశాలలో విద్యార్థినులకు మంగళవారం ఆయన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత చదువులు చదివి సమాజానికి ఆదర్శంగా నిలబడాలని సూచించారు.

**ఉత్సాహంగా చెస్ పోటీలు**

కాటారం: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని ఆదర్శనగర్ కాలనీలో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి చెస్ పోటీలు ఉత్సాహంగా కొనసాగాయి. చెస్ పోటీలను స్థానిక ఎంపీపీ పంతకాని సమ్మయ్య, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ శంకర్‌నాయక్ ప్రారంభించగా మండలంలోని యువకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గంట హేమంత్ మొదటి స్థానంలో, సుదటి సాయిలిఖిత్ రెండో స్థానంలో నిలిచారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ఆత్మకూరి మహేందర్, ఉపాధ్యక్షుడు దాసరి గట్టయ్య, సంతోషం శ్రీనివాస్‌రెడ్డి, బండం శ్రీధర్ రెడ్డి, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ నుంచి సస్పెన్షన్**

చిట్యాల: మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు బి.శ్రీనివాస్ పార్టీ కార్యక్రమాలకు వ్యతిరేకంగా పని చేస్తూ అధికార పార్టీకి కోవర్టుగా ఉన్నందున అతనిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలకు ఎవరూ వ్యతిరేకంగా పని చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్టీ అభివృద్ధికి పని చేయాలని సూచించారు.

**ఆధార్‌ను అనుసంధానం చేయించుకోవాలి**

భూపాలపల్లి రూరల్: జిల్లాలో పత్తి సాగు చేస్తున్న రైతులు బయోమెట్రిక్ ద్వారా ఆధార్‌తో అనుసంధానం చేయించుకోవాలని వరంగల్ మార్కెంగ్ ఆర్‌డీడీఎం మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2023–24 వానాకాలం సీజన్‌లో పండించిన పత్తి పంటను కనీస మద్దతు ధర రూ.7020 పొందాలంటే రైతు ఖచ్చితంగా బయోమెట్రిక్ విధానము ద్వారా ఆధార్ చేయించుకోవాలన్నారు. ఆధార్ అనుసంధానానికి పత్తి కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు చేశామన్నారు. పంట కొనుగోలు చేసిన తర్వాత ఆధార్‌తో అనుసంధానం కలిగిన బ్యాంకు ఖాతాలోనే డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు.

**16.8 కేజీల గంజాయి స్వాధీనం**



భద్రాచలం అర్బన్ : భద్రాచలంలోని పలు ప్రాంతాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మంగళవారం తని ఖీలు చేపట్టి 16.8 కేజీల ఎండు గంజాయిని స్వాధీ నం చేసుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కు చెందిన ఎక్కాల యశ్వంత్, అజయ్ వాహనంపై వెళ్తూ అనుమానాస్పదంగా కనిపించడంతో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారి వద్ద లభించిన గంజాయితో పాటు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. వీరిద్దరూ ఒడిశా రాష్ట్రంలో గంజాయి కొనుగోలు చేసి భూపాలపల్లికి తీసుకెళ్లి అమ్ముతున్నట్లు గుర్తించారు. నిందితులను భద్రాచలం ఎక్సైజ్ పోలీ సులకు అప్పగించినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సర్వేశ్వర్ తెలిపారు. తనిఖీల్లో ఎస్సైలు ముబాషీర్ అహ్మద్, అనిల్, సిబ్బంది కరీం, బాలు పాల్గొన్నారు.

**'దళితబంధు' దరఖాస్తుల పరిశీలన**

పలిమెల: మండలంలోని పలిమెల గ్రామంలో దళితబంధు పథకానికి దరఖాస్తు చేసుకున్న వారి పూర్తి వివరాల సేకరణకు అధికారులు మంగళవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారి దరఖాస్తుదారుల పూర్తి వివరాల సేకరించి, వారి సర్టిఫికేట్‌లను పరిశీలించారు. ఏపీఓ బుర్ర సునీత, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు.

**చికిత్స పొందుతున్న యువకుడి మృతి**

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండలంలోని రూపిరెడ్డిపల్లి ప్రధాన రోడ్డులో గాయపడి చికిత్స పొందుతున్న యువకుడు మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం భూపాలపల్లి మండలంలోని కాశీందేవిపల్లికి చెందిన మేనం విశ్వేశ్వర్ (17) అనే యువకుడు ఈ నెల 17న ఆటోలో వెళ్తున్న క్రమంలో రేగొండ మండలంలోని రూపిరెడ్డిపల్లి ప్రధాన రోడ్డులో ప్రమాదవశాత్తు ఆటో నుంచి కిందపడ్డాడు. కాగా, హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. మంగళవారం మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఆటోను స్వాధీనం చేసుకుని, డ్రైవర్‌గండి శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# కొనసాగుతున్న ఆశవర్కర్ల సమ్మె

భూపాలపల్లి అర్బన్: తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆశ వర్కర్లు చేపడుతున్న సమ్మె మంగళవారానికి రెండో రోజుకు చేరుకుంది. జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపడుతున్న దీక్ష శిబిరాన్ని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కంపేటి రాజయ్య సందర్శించి వారికి సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఆశవర్కర్లు ధర్నాలు, సమ్మెలు చేసిన ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితిలో లేదన్నారు. ఈ దీక్ష శిబిరంలో ఆశవర్కర్లు లక్ష్మి, కుమారి, రమక్క, సఫియా, మమత పాల్గొన్నారు.

మహాముత్తారం: తమ సమస్యలు పరిష్కరించాలని మండల కేంద్రంలో చేపట్టిన నిరవదిక సమ్మె మంగళవారం కొనసాగింది. ఈ సందర్భంగా ఆశవర్కర్లు మాట్లాడుతూ.. ప్రభుత్వం తమపై పనిభారం పెంచిందని దానికి తగ్గట్టు వేతనం అమలు చేసి తమ



భూపాలపల్లి అర్బన్‌ సమ్మెలో పాల్గొన్న ఆశవర్కర్లు

సమస్యలను పరిష్కరించాలన్నారు. అనిత, రజిత, విజయ, కవిత, నిర్మల, సుజాత, శైలజ, రాజేశ్వరి, అమ్మక్క, రాణి,శ్రీలత తదితరులు ఉన్నారు.

కాటారం: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. ఆశ కార్యకర్తలు మండల కేంద్రంలో చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. రెండో రోజులో భాగంగా మంగళవారం ఆశలు మోకాళ్లపై కూర్చొని తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ సమస్యల పరిష్కారం కోసం పలుమార్లు విన్నవించిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

**మొగుళ్లపల్లిలో..**

మొగుళ్లపల్లి: ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం పెంచాలని సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న ఆశవర్కర్లకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. ప్రభుత్వం ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయ, అరుణ, భారతి, స్వప్న, సుమలత, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన

భూపాలపల్లి అర్బన్: మధ్యాహ్న కార్మికులు చేపడుతున్న దీక్షలు మంగళవారం నాటికి 7వ రోజుకు చేరుకున్నాయి. కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న దీక్షలో భాగంగా బతుకమ్మ ఆడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న బోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరిమి సుగుణ మాట్లాడుతూ.. ప్రభుత్వ బడుల్లో వంటలు చేసి వండి పెడుతున్న కార్మికులకు బిల్లులు చెల్లించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని మండిపడ్డారు. అప్పులు తెచ్చి వంటలు వండి పెట్టిన వర్కర్స్ దుర్భర జీవితం గడుపుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం కేరళ తరహాలో మధ్యాహ్న భోజన కార్మికులకు చెల్లించిన విధంగానే కార్మికులకు వేతనాలు చెల్లించాలని, వంట గ్యాస్, కోడిగుడ్లు సరుకులను, ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన వర్కరు లక్ష్మి, స్వర్ణలత, మల్లమ్మ, రాజేశ్వరి, భవాని, భాగ్య, రజిని, రజిత, సరస్వతి, సుగుణమ్మ, పుష్ప, పద్మ, సరోజన పాల్గొన్నారు.